దామోదరాచారికి 'మహాత్మాగాంధీ' అవార్డు

ప్రజాశక్తి - యాదమరి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ మాస్టర్ కె.దామోదరాచారి చిత్రించిన చిత్రాలకు అంతర్జాతీయ, జాతీయ చిత్ర కళా పోటీలలో అవార్డుల పంట పండింది. ఆజాదికా అమత్ మహెూత్సవ్ భాగంగా కళా రత్నం ఆర్ట్ ఫౌండేషన్, బరేలీ (ఉత్తప్రదేశ్) వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆన్లైన్ ఆర్ట్ కాంటెస్ట్‌లో 'ఫ్యామిలీ'అనే ఆధునిక శైలిలో అక్రిలిక్ రంగులతో వేసిన చిత్రానికి 'కళారత్నం' అవార్డు లభించినది మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సి. ఏ.సి అకాడమీ కోయంబత్తూర్ తమిళనాడు వారు నిర్వహించిన నేషనల్ ఆన్లైన్ ఆర్ట్ కాంటెస్ట్ లో 'జాతికి అంకితం' అనే తైలవర్ణ చిత్రం 3వ ర్యాంకును గెలుచుకుంది. సజాత్మకత, దేశభక్తి, సామాజిక స్పృహతో చిత్రాలు రూపొందిస్తున్నట్లు కె. దామోదరాచారి తెలిపారు. ఎంఇఒ, ప్రధానోపాధ్యాయులు దామోదరాచారిని అభినందించారు.

తిరుపతిలో 'దసరా' తిప్పలు

- ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్
- ప్రత్యామ్నాయాలు పట్టించుకోని ఆర్టీసీ
- సొంతూళ్లకు వెళ్లేందుకు అవస్థలు
- నేడు గరుడసేవతో మరింత ఇబ్బంది

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. బస్టాండ్ ప్రాంగణం మొత్తం ఇసుకేస్తే రాలనంత మంది జనం. ప్రయాణికులతో బస్టాండ్ మొత్తం ఫుల్ అయ్యింది. ఓ వైపు దసరా సెలవులు... మరోవైపు గురువారం శ్రీవారి గరుడసేవ. ఆర్టీసీకి ముందు చూపు లేకపోవడంతో ప్రయాణికుల తిప్పలు వర్ణనాతీతం. బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి.

తిరుపతి ఆధ్యాత్మిక నగరమే కాదు. విద్య, వైద్య హబ్‌లుగానూ ప్రఖ్యాతిగాంచింది. ప్రముఖ యాత్రాస్థలంగానూ, వ్యాపార రంగంలోనూ ముందుకెళుతోంది. ఇంత ప్రాముఖ్యత గల తిరుపతికి ప్రతిరోజూ లక్ష మందిపైనే భక్తులు వచ్చి వెళుతుంటారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ సంఖ్య మరింత ఎక్కువే ఉంటుందనడంలో సందేహం లేదు. పైగా గురువారం నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ జరగనుంది. గరుడ సేవను వీక్షించేందుకు మూడు లక్షల వరకు జనాలు వస్తారని టీటీడీ, ఆర్టీసీ అధికారుల అంచనా. వచ్చే భక్తులకు తిరుపతి తిరుమల మధ్య రవాణా సౌకర్యాలు కల్పించే దానిపైనే అధికారులు దష్టి పెట్టారు. పైగా బుధవారం మధ్యాహ్నం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు బయట ప్రాంతాల నుంచి ప్రైవేటు వాహనాలను సైతం తిరుమలకు నిలిపివేశారు, ద్విచక్ర వాహనాలను అనుమతించడం లేదు. దీంతో తిరుమలలో విధులు నిర్వహించేందుకు వెళ్లే ఉద్యోగులు ఆర్టీసీ బస్సులనే ఆశ్రయించాల్సిన పరిస్థితి. చుట్టుపక్కల డిపోల నుంచి, పక్క జిల్లాల నుంచి బస్సులు రప్పించి తిరుపతి తిరుమల మధ్య సర్వీసులు నడుపుతున్నారు. అటు టీటీడీ అధికారులు ఇటు ఆర్టీసీ అధికారులు తిరుమల శ్రీవారి బ్రహ్మెూత్సవాల పైన దష్టి పెట్టారు కానీ, దసరా సెలవులను విస్మరించినట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఈనెల 14వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు దసరా సెలవులు ఇచ్చారు. 18వ తేదీ నుంచి డిగ్రీ కళాశాలలో, విశ్వవిద్యాలయాలకు సైతం దసరా సెలవులు ప్రకటించారు. అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వ కార్యాలయాలకు దసరా సెలవులు ప్రకటించడంతో హాస్టల్ విద్యార్థులు, వర్కింగ్ హాస్టల్స్ లో ఉండే చిరు ఉద్యోగులు, తదితరులు వాళ్ల సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణమయ్యారు. తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌కు చేరుకున్న వారికి ఆయా ఊర్లకు వెళ్లేందుకు బస్సులు లేకపోవడం నిరాశకు గురి చేసింది. అనంతపురం, కదిరి, మదనపల్లి, బి కొత్తకోట, కడప, పులివెందుల, పుంగనూరు, పెనుగొండ, పుట్టపర్తి వంటి ప్రాంతాల్తో పాటు, ఆఖరికి చిత్తూరుకు వెళ్లేందుకు కూడా ప్రయాణికులకు తీవ్ర అవస్థలు పడ్డారు. సుమారు ఐదు ఆరు గంటలు వేచి ఉన్నా బస్సులు రాలేదు. అరకొర బస్సులు వచ్చినా అవి రిజర్వేషన్ కే పరిమితం కావడంతో ఏం చేయాలో ప్రయాణికులకు దిక్కుతోచలేదు. కనిపించిన ప్రతి బస్సు వెంబడి పరుగులు తీయడం, ఎలాగోలా సీట్లు పట్టుకోవడం, అవి రిజర్వేషన్లు అని ఆఖరికి సిబ్బంది చల్లగా చెప్పడంతో మళ్లీ దిగటం యధాకతమైంది. ఒక దశలో ప్రయాణికులు అసహనానికి గురి అయ్యారు. మహిళలు వద్దులు పిల్లలు ఒకపక్క ఆకలితో అలమటిస్తూనే బస్సులు కోసం పరుగులు తీయడం శోచనీయం. ప్రయాణికుల రద్దీ అధికమవడంతో అక్కడున్న సూపర్వైజర్లు చేతులెత్తేశారు. బ్రహ్మెూత్సవాల్లో భాగమైన గరుడ సేవకే బస్సులు తెప్పించలేక ఇబ్బందులు పడుతుంటే ఈ దసరా సెలవులు బాధ ఏందిరా అంటూ ఉన్నత అధికారులు తలలు పట్టుకోవడం గమనార్హం. దసరా సెలవులు దష్టిలో పెట్టుకున్న రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులను, అదనపు చార్జీలు లేకుండా నడుపుతామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి ఒక్కరికి వారి గమ్యస్థానాలకు చేరుకునేందుకు బస్ సర్వీసులను తప్పకుండా ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. కానీ తిరుపతి సెంట్రల్ బస్టాండ్ లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. బస్టాండ్ లో గంటలు తరబడి నిరీక్షించిన ప్రయాణికులు అధిక డబ్బులు ఇచ్చి వెళ్లేందుకు కూడా సిద్ధపడ్డారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, దసరా సెలవులకు ఇండ్లకు వెళ్లే వారికి, సెలవులు అనంతరం తిరిగి వచ్చే వారికి రవాణా సౌకరం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రయాణికులతో తిరుపతి బస్టాండ్ కిటకిట



సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

సదుంలో 50 పడకల ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి - సోమల

సదుం మండల ప్రజల ఆరోగ్య అవసరాల రీత్యా 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించినట్లు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, ఎంపి మిథున్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆస్పత్రిని ప్రారంభించారు. సదుం ఆస్పత్రికి అన్ని సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ షన్మోహన్ ప్రకటించారు. సదుం సమీపంలో 3.47 కోట్లతో 50 పడకల ఆస్పత్రిగా అప్డేట్ చేసిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కె.నారాయణస్వామి మాట్లాడుతూ కుల, మత, ప్రాంతం, పార్టీలను చూడకుండా నవరత్నాల పథకాన్ని ఒక సంపదగా ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తున్నారన్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి హయాంలో 50 పడకలుగా ఆస్పత్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకూ సదుం ఆస్పత్రి నిర్మాణానికి రూ.9.1 కోట్లు ఖర్చు చేశామని, రూ.3.45 కోట్లతో అదనపు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ఆస్పత్రిలో అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో సమకూర్చాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రతి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించి గండికోట రిజర్వాయర్ నుంచి నీటిని నింపి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని అందిస్తామన్నారు. ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా 3.5 ఎకరాల విస్తీర్ణంలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టామన్నారు. వైద్యం నిమిత్తం సదుం ప్రజలు పీలేరు, తిరుపతికి వెళ్లే అవసరం లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, కలెక్టర్ ఎస్.షన్మోహన్, తంబళ్లపల్లి ఎంఎల్ఎ పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు. ఏనుగుల దాడిలో పంటలు నష్టపోయిన రైతులు 124 మందికి రూ.12.64 లక్షలు, ఆయుష్మాన్ భారత్ కింద హెల్త్ కార్డుల పంపిణీ, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జడ్‌పి సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, ఎపిఎంఐ డిసిఎస్‌సి కృష్ణారెడ్డి, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, పికెఎం వుడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

చిత్తూరు అర్బన్: గుడిపాల మండలం, 189 కొత్తపల్లె గ్రామంలో వేణుగోపాల స్వామి దేవాలయ పునరుద్ధరణకు గురజాల జగన్మోహన్ ఛారిటబుల్ ఫౌండేషన్(జి.జె.యం)తరపున ఛైర్మన్ గురజాల జగన్ మోహన్ బుధవారం చిత్తూరులోని తన కార్యాలయం కొంగారెడ్డిపల్లె లక్ష్మి నగర్ కాలనీలో రూ.లక్ష నూట పదహారు రూపాయల విరాళాన్ని గ్రామ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గోళ్ళ హేమాద్రి నాయుడు, మాజీ ఉప సర్పంచ్ శేషాచలం, హరి, సుబ్రమణ్యం, కళ్యాణ్, మణి, ఆదెయ్య తదితరులు వున్నారు.

టిడిపి, జనసేనల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - పలమనేరు

నియోజకవర్గంలోని గంగవరం మండలం గంద్రాజు పల్లి సమీపంలో గల ఇండస్ట్రియల్ పార్క్ (తాపసి గ్రానైట్స్) నందు మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం విజయవంతంగా జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి తెలుగుదేశం జనసైనికులు ఆత్మీయ సమావేశం జరగడం గమనార్హం. 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని గద్దె దించడమే తమ ముందున్న లక్ష్యమని ఇరు పార్టీల నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్, జనసేన రాష్ట్ర మహిళా నాయకురాళ్లు కీర్తన, సుభాషిణి, జిల్లా కార్యదర్శి దిలీప్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ్, నాగరాజు రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, పట్టణ అధ్యక్షులు బలరాంశెట్టి, జనసేన నియోజకవర్గ నాయకులు ఏవి బాబు, చైతన్య, నాగరాజు, హరీష్, మంజుల చంద్ర, శివకుమార్ తదితరులున్నారు.

27 వరకు అభ్యంతరాల స్వీకరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం టీటీడీ తిరుపతిలో నిర్మించ తలపెట్టిన అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాల టెండరు డాక్యుమెంట్లను జ్యుడిషియల్ ప్రివ్యూకు సమర్పించారు. ఈ వసతి సముదాయాల నిర్మాణానికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే ఈనెల 27వ తేదీలోపు తెలియజేయాలని టిటిడి కోరింది. తిరుపతిలో రెండో సత్రం స్థానంలో రూ.300 కోట్లతో అచ్యుతం, మూడో సత్రం స్థానంలో రూ.300 కోట్లతో శ్రీపథం వసతి గృహాలను నిర్మించనుంది.

అంతర్జాతీయ స్థాయిలో 'శ్రీజ'కు గుర్తింపు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మహిళా సాధికారతే లక్ష్యంగా వడివడిగా ఎంతో కార్యచరణతో ప్రారంభించిన శ్రీజ దశాబ్ద కాలంలోనే అంతర్జాతీయ వేదికపై నిలిచి భారతదేశ గౌరవాన్ని, మహిళల అభివద్ధికి బాటలు వేస్తున్న సంస్థగా ఖ్యాతి గడించింది. డెయిరీ రంగంలో మహిళా పాడి రైతులను సంస్థ నిర్వహణలోనూ భాగం చేస్తూ వినూత్న రీతిలో మహిళా సాధికారత సాధించింది. శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత మొదలైన శ్రీజ ప్రస్థానం నేడు అంతర్జాతీయ వేదికపై నిలిచి శ్రీజా కార్యచరణను ప్రపంచ దేశాలు అవలంబించేలా చేసింది. అమెరికాలోని చికాగో వేదికగా నిర్వహించిన ఇంటర్నేషనల్ డెయిరీ ఫెడరేషన్ కార్యక్రమంలో ప్రపంచంలో ఉమెన్ ఇన్ డెయిరీ అనే అంశంలో దాదాపు 173 దేశాలు పోటీ పడ్డాయి. శ్రీజ సంస్థ అవలంబిస్తున్న అత్యధిక టెక్నాలజీ, ఆన్లైన్ చెల్లింపులు, మహిళా సాధికారత కోసం నూతన కార్యచరణతో కూడిన కార్యక్రమాల నిర్వహణ వీటి ముందు ఏ దేశానికి చెందిన కంపెనీలు నిలువు లేక పోయాయి అనడంలో అతిశయోక్తి లేదు. శ్రీజ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్నోవేషన్ విభాగంలో ఈ అవార్డును జయతీర్థచారి అందుకొని అంతర్జాతీయ వేదికపై శ్రీజ ప్రస్థానాన్ని హాజరైన డెలిగేట్స్ కు వివరించారు. పాడిరంగంలో మహిళల పాత్రను ప్రతి ఒక్కరూ గర్వించే స్థాయికి తీసుకురావడానికి ఎంతో కషి చేశామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మహిళా సభ్యుల సంఖ్య కలిగిన శ్రీజ సంస్థకు మహిళల నాయకత్వాన్ని పెంపొందించడానికి, పాడి పరిశ్రమలో వారి సాధికారతకు బాటలు వేయడానికి ఉద్దేశించిన అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. లక్షా 20 వేల మంది మహిళా పాడి రైతులు తరపున ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం శ్రీజ కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 11 జిల్లాల్లో సగటున 6.5 ఎల్ఎల్‌పిడి పాల సేకరణ చేస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 71,200 కోట్ల టర్నోవర్ ను సాధించగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు. శ్రీజ 2.0 లక్షల మంది మహిళల సభ్యత్వ నమోదు, 10.0 లక్షల లీటర్ల పాల సేకరణలను రాబోయే మూడు సంవత్సరాలకు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (ఏహెచ్డి) అల్కా ఉపాధ్యాయ పాల్గొని మాట్లాడుతూ శ్రీజ సంస్థకు ఇంతటి గొప్ప అవార్డు రావడం సంతోషంగా ఉందని, ఏ డెయిరి సంస్థకైనా ఇదే అతిపెద్ద అవార్డు అని అన్నారు.

చికాగోలో అవార్డు అందుకున్న సీఈఓ జయతీర్థచారి
మరింత ఉత్సాహంతో పనిచేస్తాం: ఛైర్‌పర్సన్ శ్రీదేవి

చికాగోలో అవార్డును అందుకుంటూ...

శ్రీజ ఛైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో శ్రీజ సంస్థకు గుర్తింపు రావడం అభినందనీయమని, ఈ అవార్డుతో మరింత ఉత్సాహంతో పని చేస్తూ మహిళా సాధికారతకు, పాడి పరిశ్రమ అభివద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. అవార్డు ఎంపికలో మూడు కంపెనీల మధ్య పోటీ కొనసాగిందని మూడు కంపెనీలలో రాజస్థాన్లోని ఉదయపూర్ కు చెందిన ఆశా మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, గుజరాత్ మిల్క్ అండ్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్లను దాటి శ్రీజ ఈ అవార్డును సొంతం చేసుకుందన్నారు. శ్రీజ సంస్థకు ఇంతటి గుర్తింపు రావడం పట్ల కంపెనీ వర్గాలు, ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

సిపిఎస్ రద్దు చేయాలని..
నేటినుంచి యుటిఎఫ్ నిరవధిక దీక్ష

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఉదయం 10 గంటల నుండి సిపిఎస్, జిపిఎస్ ను రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చిత్తూరు అర్.డి.ఓ. కార్యలయం ఎదుట రైతు బజారు ముందు నిరవధిక దీక్షలు యు టి ఎఫ్ చిత్తూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో బుధవారం నుండి నిరవధిక దీక్ష చేస్తోంది. 19వ తేదీ అన్ని జిల్లాలలో జిల్లా నాయకత్వం, 20వ తేదీ తాలూకా డివిజన్ కేంద్రాలలో డివిజన్ మండలాల నాయకత్వం ఉపాధ్యాయులు దీక్షకు కూర్చోవడంతో ఈ దీక్షలు ప్రారంభం అవుతాయి. 21వ తేదీ సిపిఎస్ ఉపాధ్యాయులు ఉద్యోగులు నిరవధిక దీక్షలో కూర్చోవాలని కోరుతున్నారు. ఈ ఉద్యమంలో పాల్గొని ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ని సాధించేవరకు కలసి పోరాడాలని యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు .వీరి దీక్షలకు సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు సంఘీభావం ప్రకటించారు.

నేడే 4వ విడత జగనన్న చేదోడు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

జిల్లాలో 8662 మందికి రూ.8.66 కోట్లు లబ్ధి

జగనన్న చేదోడు 4 విడత ఆర్థిక లబ్ధి విడుదల చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి గురువారం ఉదయం 10.30 గంటలకు కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు నుండి కంప్యూటరు బటన్ నొక్కి లాంఛనంగా ప్రారంభించనున్నారని కలెక్టర్ ఎస్. షణ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సచివాలయంలో నిర్వహించే జిల్లా స్థాయి కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, జెడ్పి ఛైర్మన్, జిల్లా కలెక్టర్, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 21-60 సంవత్సరాల వయసు కలిగి షాపులున్న రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ వత్తిదారులకు జగనన్న చేదోడు పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక లబ్ధి చేకూరనుందని, జిల్లాకు సంబంధించి 8,662 మందికి రూ.8.662 కోట్లు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

పేదల సమాధులపై పునాదులా : బొజ్జల సుధీర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అధికారం ఉంది కదా అని పేదలను సమాధి చేసి, ఆ సమాధులపై పునాదులు వేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హెచ్చరించారు. ఈదులగుంట, అప్పలాయగుంట వివాదం నేపథ్యంలో బుధవారం ఆయన బాధిత పేదలను పరామర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఓ వైసీపీ నాయకుడు పేదలు నివసించే ప్రాంతంలో మంగళవారం సాగించిన దౌర్జనకాండపై ఆరా తీశారు. తదనంతరం మీడియాతో మాట్లాడుతూ అప్పలాయగుంట, ఈదులగుంట ప్రాంతాలు పూర్తిగా పోరంబోకు స్థలాలని జిల్లా కలెక్టర్ స్వయంగా నివేదిక ఇచ్చారంటూ సంబంధిత ప్రతిని మీడియాకు చూపించారు. అయితే 30 ఏళ్లుగా సుమారు 200 మంది పేదలు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తుంటే, వారికి హక్కు కల్పించాల్సిన ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి భక్షించాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. అధికార పార్టీ ఎన్ని బెదిరింపులకు పాల్పడినా ఈదులగుంట, అప్పలాయగుంట ప్రాంతాల్లో నివసించే ఏ ఒక్క పేదవాడు ఇళ్లు ఖాళీ చేయొద్దనీ, అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలకు టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే పేదలకు ఇంటి నివేశ పత్రాలు అందజేసి, పక్కా ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. గాలి మురళీ నాయుడు, మునిరాజానాయుడు తదితర నేతలు పాల్గొన్నారు.

శ్రీవారి సేవకుల సేవలో స్వార్థం లేదు : టిటిడి ఛైర్మన్

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి సేవకులు స్వామివారికి అందరికంటే ఎక్కువ ప్రీతిపాత్రులని, వారి సేవలో ఏ స్వార్ధం లేదని, జీతం భత్యం ఏమీ లేకుండా నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తిరుమల శ్రీవారి సేవాసదన్‌లో శ్రీవారి సేవకులతో బుధవారం సమావేశమయ్యారు. 15 లక్షల మంది శ్రీవారి సేవకులు ఉండటం సామాన్యమైన విషయం కాదన్నారు. 2003 నుంచి ఎంతో డిమాండ్‌తో శ్రీవారి సేవ మారిందన్నారు. శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడసేవ గురువారం జరగనుందని, జాగ్రత్తగా భక్తుల పట్ల వ్యవహరించాలన్నారు. హైందవ ధర్మ పరిరక్షణలో శ్రీవారి సేవకులు భాగస్వాములని అన్నారు.

సర్వభూపాల వాహనంపై శ్రీనివాసుడు

తిరుమల : శ్రీవారి నవరాత్రి బ్రహ్మెూత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి ఉదయం కల్పవక్ష వాహనంపై, రాత్రి సర్వభూపాల వాహనాలపై మాడా వీధుల్లో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిస్తారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవో సదా భార్గవి, సివిఎస్వో నరసింహ కిషోర్ పాల్గొన్నారు.

కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మికి పట్టువస్త్రాలు సమర్పణ

దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొల్హాపూర్ మహాలక్ష్మీ అమ్మవారికి బుధవారం టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ బందానికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి అమ్మవారికి సమర్పించారు. అర్చకులు ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టీటీడీ ముంబయి స్థానిక సలహామండలి అధ్యక్షుడు రాజేష్ కుమార్ శర్మ, బోర్డు సభ్యుడు మిలింద్ కేశవ్ నర్వేకర్, తిరుమల శ్రీవారి ఆలయ పారుపత్తేదార్ తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవకులతో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

-కొల్హాపూర్ అమ్మవారికి శ్రీవారి పట్టువస్త్రాలు తీసుకెళుతూ...

సిసి రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ

భూమి పూజ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-వి.కోట: స్థానిక పంచాయితీ పరిధిలోని ఉప సర్పంచ్ అక్కల్ ఆధ్వర్యంలో బుధవారం సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అక్కల్ మాట్లాడుతూ జెడ్పి నిధులు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు పడుతోందన్నారు. పట్టపల్లె సిసి రోడ్డుకు రూ.2.50లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. గ్రామ సమస్య తెలిసి నిధులు మంజూరు చేసి జెడ్పిచైర్మన్ శ్రీనివాసులు, ఆయన తనయుడు నరేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు జెడ్పి చైర్మన్ కృషి చేస్తున్నారని కొనియాడారు. వేగవంతంగా సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి త్వరగా గ్రామస్తులకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఉపసర్పంచ్ అక్కల్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటపతి, వార్డ్ సభ్యులు కృష్ణ, వైసిపి నేత కృష్ణమూర్తి గ్రామస్తులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా ఉంటుందని ఆ పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్వేటినగరంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపి విజయసాయిరెడ్డి విడుదల చేసిన ప్రెస్‌నోట్‌ను ఆయన తప్పుబట్టారు. వైసిపి 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓటమి పాలవ్వ తుందన్నారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయాన్ని సాధిస్తుందన్నారు. ఆంధ్రాలోనూ కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.

టిడిపి నేతకు పరామర్శ

ఆర్థిక సహాయం చేస్తున్న టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని పెద్దకాల్వకు చెందిన టిడిపి మాజీ ఎంపిటిసి సంపత్ అనారోగ్యం పాలై కోల్కొన్నారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ మంగళవారం రాత్రి సంపత్‌ను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు చిట్టిబాబు నాయుడు, స్వామిదాస్ పలువురు ఉన్నారు.

‘ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందే’

పాదయాత్రగా వస్తున్న నాయకులు

ప్రజాశక్తి-సోమల: రానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలలో చట్టబద్ధతతో కూడిన ఎస్సి వర్గీకరణ తీసుకొచ్చి న్యాయం చేయాలని జిల్లా యువజన విభాగ అధ్యక్షులు మాటూరి మురళి అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఆలంపూర్ నుండి హైదరాబాదు వరకు మందకృష్ణ మాదిగ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా పుంగనూరు నుండి పులిచెర్ల వరకు ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. ఆ యాత్ర బుధవారం సోమలకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం మందకృష్ణ అనేక పోరాటాలు చేస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మొఘల్లీశ్వర, వెంకటరమణ, మంద రామనాథం, ప్రకాష్, శివయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి-నగరి: స్థానిక కేవీకే మైదానంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి 8వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు సంబంధిత కోచింగ్ క్యాంప్ ప్రారంభమైంది. మంత్రి ఆర్కేరోజా సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ నెల 21వ తేదీ వరకు కోచింగ్ క్యాంప్ జరుగుతుందని 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బాలాజి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డి.గోపి, పీడీలు ఎన్ఆర్ మణి, చంద్ర, శ్రీనివాసతేజ, నాయకులు కృష్ణమూర్తి, యాకోబు, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని అత్తికుప్పం గ్రామానికి చెందిన జయరామప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం వైసిపి, టిడిపి నేతలు మృతదేహానికి నివాళులు అర్పించారు. ఇరు పార్టీ నుంచి చెరో రూ. 10వేలను ఆర్థిక సాయంగా మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్లపల్లికి చెందిన మాజీ రేషన్ డీలర్ రామకష్ణారెడ్డి తల్లి జయమ్మ బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఆమె మతి దేహానికి నివాళులు అర్పించారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన మాజీ ఎంపిపి

ప్రజాశక్తి-రామకుప్పం: టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడును రామకుప్పం మాజీ ఎంపీపీ హేమలత, ఆంజనేయరెడ్డి కుటుంబం మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మంగళగిరి పార్టీ జాతీయ కార్యాలయంలో పుష్పం గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని అచ్చెంనాయుడు అన్నట్లు మాజి ఎంపిపి తెలిపారు.

వైసిపిని గెలిపించాలని అభ్యర్థన

ప్రజాశక్తి-రామకుప్పం: కుప్పంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ భరత్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ నేతలు ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం మండల పరిధిలోని పంద్యాల మడుగు గ్రామంలో మహిళలకు పసుపు, కుంకుమ సారె అందజేసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్వేతారాంబాబు, జడ్పిటిసి నితిన్, కన్వీనర్ బాబు రెడ్డి, ఆరేళ్ల జయప్ప, గుడిపల్లి ఎంపీపీ వరలక్ష్మి గోపి తదితరులు పాల్గొన్నారు.

పచ్చాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పలమాల గ్రామంలోని పచ్చాలమ్మ ఆలయంలోని పచ్చాలమ్మ దేవత బుధవారం శరవన్న రాత్రులలో భాగంగా గాయత్రిదేవిగా దర్శమిచ్చింది. అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు, చేసి, పూల అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు చేశారు. దేవి శరవన్న రాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ నిరంజన్ రెడ్డి తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

ఉపాధ్యాయుల దీక్షకు సిపిఎం మద్దతు

జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చేస్తున్న నిరాహారదీక్షకు సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004లో పెన్షన్ విధానం రద్దు చేసినప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారని, ముఖ్యంగా ఎపిలో గత నాలుగైదు సంవత్సరాలుగా ఉద్యమం సమరశీలంగా నడుస్తున్నదని ఈ పోరాటానికి సిపిఎం మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ పోరాటాన్ని అణచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని ఈ నిరాహారదీక్ష ఇతర సంఘాలు, రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలన్నారు. గత ముఖ్యమంత్రి సిపిఎస్‌ను రద్దు చేస్తానని గత ఎన్నికల్లో హామీనిచ్చారని, తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హామీలు నెరవేర్చినట్లు ఇతను కూడా నెరవేర్చుతాడని కోరుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఓట్లు వేయగా ప్రభుత్వ ఉద్యోగులు నమ్మారని ఇప్పుడు తెలియక వాగ్దానం చేశానని ముఖ్యమంత్రి మోసపూరిత ప్రకటనలు చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. ఉద్యోగులపట్ల విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారని అన్నారు. సిపిఎస్ రద్దుకు చేస్తున్న పోరాటం న్యాయమైనదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ఈ ఆందోళనకు అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. సిపిఎస్ రద్దుపై అన్నిరాజకీయ పార్టీలు తమ వైఖరి ప్రకటించాలని కోరారు.

చెప్పినట్లు వినండి లేదా మండలం విడిచి వెళ్లిపోండి

- పంచాయితీ కార్యదర్శిపై వైస్ ఎంపిపి ఆగ్రహం
- వాడివేడిగా సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-పాలసముద్రం: తాను చెప్పినట్లు నడుచుకోవాలి లేకుంటే మండలం విడిచి వెళ్లిపోవాలని వైస్ ఎంపిపి శేఖర్ మండడి పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణపై మండిపడ్డారు. బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. ఎంపిపి శ్యామల అధ్యక్షత వహించారు. వనదు ర్గాపురం పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, డిజిటల్ అసిస్టెంట్ మనీష్‌లపై వైస్ ఎంపిపి మండిపడుతూ బెంగళూరులో ఉన్న ఓ వ్యక్తి చెబితే వింటారు..నేను చెబితే కుంటి సాకులు చెబుతారా అంటూ మండిపడ్డారు. విషయాన్ని డిప్యూటి సిఎం దృష్టికి తీసుకెళతానన్నారు. గంగమాంబపురం సర్పంచ్ హరి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు ఎత్తుకెళ్లారని నెల ముందు చెబితే ఇంతవరకు విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. నం సింహపురం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ తమ గ్రామంలో పాఠశాల లేకపోవడం వల్ల 40మంది పిల్లలు ప్రయివేటు పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని, సమస్యను గడిచిన మూడు సమావేశాలలో లేవనెత్తినా విద్యా శాఖ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తహశీల్దార్ బాబు మాట్లాడుతూ వనదుర్గాపురంలో శవాన్ని అడ్డుకోవడం బాధాకరమని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడడాన్ని 50సెంట్లు భూమిని పంచాయితీకి శ్మశాన వాటికకు అప్పగించామన్నారు. ఆ స్థలాన్ని ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపిపి శ్యామల మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన సమస్యలను పది రోజుల లోపు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్ రాజ్‌కుమార్, జడ్పిటిసి అన్నుగలన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా కళాశాల నిర్వహణ

- తనిఖీల్లో గుర్తించిన అధికారులు

కళాశాలలో చేపడుతున్న అధికారులు

ప్రజాశక్తి-నగరి: పట్టన పరిధిలోని నాగలాపురం రోడ్డులోని ఓ భవనంపై అంతస్తులో నిర్వహిస్తున్న అమతం పారా మెడికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ని డిఐవో రవిరాజు తనిఖీ చేశారు. ఇటీవల ఎలాంటి అనుమతులు లేకుండా కళాశాల నిర్వహిస్తున్నారని వచ్చిన ఆరోపణ నేపథ్యంలో బుధవారం డిఐవో బృందం ఆ కళాశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కళాశా లకు సంబంధించిన రికార్డులను, విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల వివరాలను ఆరాదీశారు. ఆ తరువాత డాక్టర్ రవిరాజు విలేకరులతో మాట్లాడుతూ పారామెడికల్ కళాశాలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ప్రైవేటు ఆర్గనైజేషన్ తరపున వీరు ఇన్‌స్టిట్యూట్ నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక్కో విద్యార్థి నుంచి రూ.20వేలు చొప్పున ఫీజులు వసూలు చేసినట్లు గుర్తించామన్నారు. డీఎం ఎల్‌టీ, డీఎన్ఎ, డీపీఎ, డీహెచ్ఎన్ఎం, డీవోటీటీ, ఈసీజీ, ఎక్స్‌రే, డిప్లమా ఇన్ ఆప్టోమెట్రీ లాంటి కోర్సులలో విద్యార్థులను చేర్చుకున్నట్లు తెలిసిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో విద్యార్థులకు ట్రైనింగ్ కూడా ప్రైవేటు ఆసుపత్రులలో ఇస్తున్నట్లు తేలిందన్నారు. వీరిచే సర్టిఫికేట్లు కూడా విద్యార్థులకు ఉపయోగపడవని వివరించారు. తనిఖీల్లో తేలిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. డిఎంహెచ్‌వో కార్యాలయ అధికారి జయరాం పాల్గొన్నారు.

ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు

బైరెడ్డిపల్లి:క్యాంపును పర్యవేక్షిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు మెరుగైన వైద్య సేవలను తీసుకొచ్చిందని ఎంపిడివో శ్రీదేవి అన్నారు. మండలంలోని నెల్లేపల్లి సచివాలయ పరిధిలో సర్పంచ్ గంగయ్య ఆధ్వర్యంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి అబ్బు అనిత, వైఎంపిపి బేబి, నాయకులు రవీంద్రారెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే సిఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఎంపిపి లతబాలాజీ అన్నారు. స్థానిక పాఠశాలలో సర్పంచ్ ధనంజయమ్మ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి హాజరై వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. సురక్ష కిట్‌లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రాజు, ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడివో మోహన్‌మురళి తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని కొదలమడుగు పంచాయతీలో సర్పంచ్ మాలతి ఆధ్వర్యంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ స్థాయిలో కార్పొరేట్ వైద్య సేవలు రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్నట్లు ఆమె అన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనపల్లిలో సర్పంచ్ రేణుక శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. క్యాంపులో 206మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపిపి అన్నారు.

వేడుకగా శరన్నవరాత్రులు


ప్రత్యేక అలంకరణలో బోయకొండ గంగమ్మ

ప్రజాశక్తి-చౌడేపల్లి: ధనలక్ష్మి అలంకరణలో బుధవారం బోయకొండ గంగమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం బోయకొండలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పోటెత్తారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కార్వేటినగరం: స్థానిక బంగారమ్మ ఆలయలో దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం విశేషంగా పూజలు జరిగాయి. ఆలయ పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. అన్నపూర్ణదేవిగా అమ్మవారు భక్తులకు దర్శినమిచ్చారు.

బంగారుపాళ్యం: స్థానిక రాజా వీధిలోని ముత్యాలమ్మకు ఆలయ అర్చకులు విశేష అభిషేకాలు చేసి పట్టు వస్త్రాలు ఆభర ణాలతో సుందరంగా అలంకరించారు. బుధవారం అన్నపూ ర్ణాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

గంగాధర నెల్లూరు: వేపంజేరి లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి. బుధవారం సాయంత్రం స్వామి, అమ్మవార్లను అర్చకులు సంహవాహనంపై ఊరేగించారు. ఆలయ దేవస్థానం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అడ్వకేట్ శ్రీధర్, ఆలయ మేనేజర్ వెంకటేశులు రెడ్డి పలువురు పాల్గొన్నారు. స్థానిక అల్లియెల్లమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎస్‌సిల అభివృద్ధి జగన్ తోనే సాధ్యం

వైసీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎస్‌సి విభాగం అధ్యక్షులు గాదిపాకుల కిరణ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఎస్సీల సామాజిక అభివృద్ధి సీఎం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని వైసీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎస్‌సి విభాగం అధ్యక్షులు గాదిపాకుల కిరణ్ అన్నారు. నెల్లూరులో బుధవారం జరిగిన వైసీపీ ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల ఎస్‌సి నాయకుల సమావేశంలో కిరణ్ పాల్గొన్నారు. ‘జగనన్న ఆలోచన విధానం వర్ధిల్లాలి’ అన్న నినాదంతో రాబోయే ఎన్నికలకు ఎస్సీలను సన్నద్ధం చేయాలని ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు జూపూడి ప్రభాకర్, మంత్రి మేరుగ నాగార్జున, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి పిలుపునిచ్చారని కిరణ్ఎ తెలిపారు. అనంతరం ఎంపీ సురేష్‌ను సత్కరించారు. చింతా రాజేంద్ర, వీరేంద్ర పలువురు పాల్గొన్నారు.

నారాయణలో ఫ్రీడమ్ ఫెస్ట్ 2023

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణం లోని నారాయణ ఇంజనీరింగ్ కళాశా లలో స్వేచ్ఛ ఫ్రీడమ్ ఫెస్ట్ 2023 ను బుధవారం నిర్వహిం చారు. ఈ ప్రోగ్రామ్ లో విద్యార్థు లకు వర్క్‌షాప్ పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ ,క్రియేటివ్ రైటింగ్, డ్రాయింగ్ , ఐడియా ప్రెజెంటేషన్, జామ్స్ ,రీల్ మేకింగ్ అనే వివిధ అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. 1245 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్వేచ్ఛా ఇన్‌చార్జి డాక్టర్ శ్రీపతి రాయ్ , కమిటీ సభ్యులు 20 మంది కలసి విద్యార్థుల కి వర్క్‌షాప్ నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రవిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వర్క్ షాప్ లలో పాల్గొనడం వల్ల ఎన్నో మెలకువలు నేర్చుకుంటారన్నారు.

చెరకు తోట దగ్ధం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పెరుమాళ్లపల్లికి చెందిన రాజారెడ్డి తోట విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. రైతు రాజారెడ్డి మాట్లాడుతూ సుమారు 2.5ఎకరాలలో చెరుకుతోట సాగు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం అకస్మాత్తుగా ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మోటార్‌కు వచ్చే సర్వీస్ వైర్లు షార్ట్ సర్క్యూట్‌తో నిప్పులు చెలరేగాయన్నారు. నిప్పులు చెరుకుతోటకు అంటుకోవడంతో మంటలు వ్యాపించి తోట కాలిపోయిందన్నారు. అప్పటికే ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చినా అక్కడికి చేరుకొనే లోపే తోట పూర్తిగా దగ్ధమైందని వివరించారు. చేతికొచ్చే పంట కళ్లెదుటే మంటల్లో కాలిబూడిదైందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న టిడిపి నేతలు లోకనాథ్ రెడ్డి, మోహన్ మురళి రాజారెడ్డి పొలాన్ని పరిశీలించారు. కాలిపోయిన పంటకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించి రైతును ఆదోకావాలని డిమాండ్ చేశారు. చెంగల్‌పండురెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సమిష్టి కృషితోనే పార్టీ గెలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రెడ్డెప్ప

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: సమిష్టి కృషితోనే పార్టీ గెలుపు సాధ్యమవుతుందని ఎంపిపి మొగసాల రెడ్డెప్ప అన్నారు. మండలంలోని గృహసారథులు, ప్రజాప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. మ్యానిఫెస్టోలోని అన్ని హామీలను నెరవేర్చిన ఘనత సిఎం వైఎస్ జగన్‌కే దక్కుంతుందన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందజేసే వ్యవస్థను రూపొందించి ప్రజలకు ప్రభుత్వ చేరువైందన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలని విజ్ఞప్తించారు. చేసిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమ పథకాలను సగర్వంగా చెప్పుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న ఉత్సాహంగా పనిచేయాలని కోరారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి. వైస్ఎంపీపీ నారాయణస్వామి, రూపజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.10 కోట్లతో ఆలయాల అభివృద్ధి

ప్రజాశక్తి-కార్వేటినగరం: పురాతన ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వైసిపి నేత బాలాజి అన్నారు. బుధవారం కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి ధనంజయవర్మతో కలసి ఆయన మాట్లాడారు. డిప్యూటి సిఎం నారాయణస్వామి చొరవతో గత ఏడు సంవత్సరాలుగా పురాతన ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాన్నారు. అందులో భాగంగా ఎండోమెంట్ నిధులు రూ.66లక్షలు, స్కంధపుష్కరిణిలో రూ.1.20లక్షలతో నిరాలి మండపం, అదే విధంగా టిటిడి కళ్యాణమండపు అదనపు గదుల కోసం రూ.1.20లక్షలు, కుమారగిరి సుబ్రమణ్యస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.10లక్షలు, వివిధ గ్రామాలల్లో ఆలయాల నిర్మాణానికి రూ.40లక్షలు టిటిడి నిధులను డిప్యూటి సిఎం మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. రానున్న శివరాత్రికి కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎంకి కృతఘ్నతలు తెలియజేశారు.

విద్య, వైద్యంపై సిఎం ప్రత్యేక దృష్టి

డిప్యూటి సిఎం నారాయణస్వామి

మాట్లాడుతున్న డిప్యూటి సిఎం

ప్రజాశక్తి-పుంగనూరు: సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించారని డిప్యూటి సిఎం నారాయణ స్వామి అన్నారు. బుధవారం పుంగనూరులో రూ. 5.5కోట్లతో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిధున్‌రెడ్డి, ఎంపి రెడ్డెప్పలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ షన్మోహన్‌లు పాల్గొన్నారు.

మారథాన్, సైక్లింగ్ ద్వారా చిరుధాన్యాలపై

అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - క్యాంపస్ : అంతర్జాతీయ మిల్లెట్స్ ఇయర్ 2023 పురస్కరించుకుని మంగళవారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉదయం ఆరున్నర గంటలకు విశ్వవిద్యాలయం ప్రముఖ భరతమాత విగ్రహం నుండి మారథాన్, సైక్లింగ్ అనే కార్యక్రమం మిల్లెట్స్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి నగర కమిషనర్ డి. హరిత, విశిష్ట అతిథిగా రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ డా కె.వి శ్రీనివాసరావు, సన్మాన అతిథిగా తుడా సెక్రటరీ ఎస్ లక్ష్మి, విశేష అతిథిగా ఆంధ్రప్రదేశ్ పూర్వపు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ ముక్తేశ్వరరావు హాజరయ్యారు. ప్రముఖ ఆయుర్వేదిక్ ఫిజీషియన్, లిబ్రరీ క్రిటిక్ డా.జి పూర్ణచంద్, మిల్లెట్స్ పైన విశేష కృషిచేస్తున్న పద్మశ్రీ, చిరుధాన్యాల పరిశోధకులు డా.ఖాదర్ వలీ, రైతు నేస్తం ఫౌం డేషన్ ఫౌండర్, పద్మశ్రీ డాక్టరు వై వెంకటేశ్వర రావు కార్యక్రమానికి విచ్చేశారు. డి హరిత మాట్లాడుతూ మిల్లెట్స్ మన జీవితంలో భాగంగా చేసుకుని మనమందరం ఆరోగ్యంగా ముందుకు సాగాలని, మన శరీరంలో రోగాల ను మిల్లెట్స్ సహాయంతో ఏ విధంగా నివారించవచ్చు? ఎటువంటి శక్తిని మనం పొందవచ్చు అనే అంశాన్ని వివరించారు. విశిష్ట అతిథి రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్. డా. శ్రీనివాసరావు మాట్లాడుతూ మిల్లెట్స్ ఇయర్ సందర్భంగా ఈ మారథాన్, సైక్లింగ్ నిర్వహించడం చాలా గర్వకారణమైన విషయమని తెలిపారు. చివరగా అందర్నీ అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ విశ్వవిద్యా లయం వైస్ ఛాన్సలర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, ముఖ్య తిథులు విచ్చేసిన డి.హరిత, ఇతర అతిథులతో కలిసి జెండా ఊపి ఈ మారథాన్, సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ విశ్వవిద్యాలయంలోని భరతమాత విగ్రహం నుండి ప్రారంభమయ్యి, రామకృష్ణడీలెక్స్, జ్యోతిటాకీస్, మహతి రోడ్, ఎన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా బాలజీ కాలనీ కూడలి మార్గం గుండా సౌత్ గేట్ ద్వారా విశ్వవిద్యాలయం భారతమాత విగ్రహం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమానికి డా.పి.మాధవరావు కో-ఆర్డినేటర్ గా, డా.ఆర్.లక్ష్మీ నారాయణ, డా. కుమార భాగేవాడిమట్ అడిషనల్ కో-ఆర్డినేటర్లు గా వ్యవహరించారు. ప్రత్యేకించి ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డా.ఎ.చందూలాల్, ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ ర్యాలీ విజయవంతానికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపకులు అధికారులు, రీసెర్చ్ స్కాలర్స్, ఎన్-ఎస్ఎస్ వాలంటీర్లు, ఇతరులు 500 పైగా పాల్గొని విజయవంతం చేశారు.

శరవేగంగా భూముల రీసర్వే..

సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని కంచన పుత్తూరు గ్రామ రెవెన్యూలో భూముల రీసర్వే శరవేగంగా సాగుతోందని తహసీల్దారు భార్గవి తెలిపారు. భూముల రీ సర్వేతో భూసమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందు కోసం భూములకు సంబంధించిన రికార్డులను పక్కాగా సిద్ధం చేసినట్లు తెలిపారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కా రం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భూముల రీసర్వే రైతులకు ఓ వరమని, రైతులందరూ భూముల రీసర్వేకు సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత గ్రామీణ, పట్టణ, ప్రాంతాల్లో వ్యవసాయ, గ్రామకంఠం స్థిరాస్తుల సర్వే , భూముల రీ సర్వేలో ఆన్ రిజిస్టర్ వంశపారం పర్య భూములను గుర్తించి రికార్డులలలో నమోదు చేసి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తామని, పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కరం అవుతాయని తెలిపారు. సాగులో ఉన్నవారి పేరుపై భూమికి పాసుపుస్తకాలు వస్తాయని. ఆన్లైన్లో వారి పేరు నమోదు అవుతుందన్నారు. భూమి కొలతలు పక్కాగా ఉంటాయని, హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కంచన పుత్తూరు గ్రామ రెవెన్యూలో 2000 ఎకరాల భూమి ఉందని, అందులో 1200 ఎకరాలకు పైగా సర్వే పూర్త యిందన్నారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: మండలంలోని 49కొత్తపల్లి మిట్ట వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ షేక్షావల్లీ తెలిపారు. బుధవారం ఆయన వివరాలను వెల్లడించారు. మండలంలోని సికె పురంకి చెందిన లక్ష్మీపతి, కామేష్‌లు ద్విచక్ర వాహనంపై చిత్తూరు నుంచి స్వగ్రామానికి వస్తుం డగా కొత్తపల్లిమిట్ట వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొ నింది. దీంతో వీరి బైక్ మరో బైక్‌ని ఢీకొనడంతో గంగాధరనెల్లూరు మండలం నెల్లేపల్లికి చెందిన రజిని (జగన్మోహన్)(28)కి తీవ్ర గాయాలైయ్యాయన్నారు. ప్రమాదంలో ముగ్గురికి గాయాలు కాగా జగన్మోహన్ వేలూరు సిఎంసిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. ప్రమాదానికి కారణమైన కారును స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చోరి కేసులో ఇద్దరికి జైలు శిక్ష

ప్రజాశక్తి-నగరి: వివిధ చోరీలకు పాల్పడిని ఇద్దరు నేరగాళ్లకు నగరి కోర్టు జైలు శిక్ష విధుస్తూ తీర్పునిచ్చింది. పట్టనంలోని ప్రకాశం రోడ్డులోని ఓ సూపర్ మార్కెట్, మరో చోట బీరువా పగలగొట్టి నగదు అపహరించడం, నింద్రలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన కేసులలో బెంగళూరుకు చెందిన అశోక్(24), సంపత్(29)ని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. బుధవారం కేసు విచారణకు రాగా ఎపిపి రమాశాంతి వాధించారు. దీంతో అశోక్, సంపత్‌లకు 10నెలలు జైలుశిక్ష, రూ.100 చొప్పున జరిమానా విదుస్తూ కోర్టు ఇంచార్జి జెడ్జి గోపాలకృష్ణ తీర్పునిచ్చినట్లు సిఐ సీఐ సురేష్ తెలిపారు.

కుక్కల దాడి.. చిన్నారికి తీవ్రగాయాలు

భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని ఆరుంధతి వాడకు చెందిన జయలక్ష్మి, వేంకటేష్ కుమార్తె గీతుమాలిక (3) పై కుక్కల గుంపు దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. గీతుమాలిక వీధిలో ఆడుకుంటుండగా 10కి పైగా ఉన్న కుక్కల గుంపు దాడి చేసి, శరీరమంతా కరవటంతో 30పైగా గాట్లు పడ్డాయి. ఇది గమనించిన తల్లి జయలక్ష్మి కుక్కలను తరిమి గీతు మాలికను రక్షించి, స్థానిక ప్రభుత్వాసుపత్రి తీసుకెళ్లగా వైద్య -సిబ్బంది ప్రథమ చికిత్స అందించి. తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కల గుంపులు దర్శనమిస్తున్నాయని, వీటి అరుపులతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతూ కుక్కల బారిన పడుతున్నారు. సంబంధితశాఖ ఉన్నతాధికారులు స్పందించి కుక్కల నుండి రక్షణ కల్పించాలని కోరారు.

తెల్లరాయి అక్రమార్కులపై దాడులు

-అనుమతులు లేకుంటే కేసులు నమోదు..

- అటవీ, రెవెన్యూ అధికారుల హెచ్చరిక

ప్రజాశక్తి - బాలాయపల్లి : అనధికారకంగా అటవీ, రెవెన్యూ శాఖ ప్రభుత్వ భూములలో తెల్లరాయి లోడుతున్న జెసిబిని రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు దాడులు చేసి పట్టుకున్న సంఘటన బుధవారం వెలుగు చూసింది. తహశీల్దారు శ్రీనివాసులు కథనం మేరకు.. మండలంలోని నాయుడు చెరువు కండ్రిగ (పెండెరే డ్డివారిపల్లి) గ్రామంలో తెల్లరాయి అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండా జెసిపి తో తెల్లరాయి లోడుతున్నారని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి జెసిబిని, తెల్లరాయి ఆక్రమంగా లోడుతున్న వారితో సహా అదుపు లోకితీసుకున్నారు. చట్టపరిధిలో లేకుంటే కేసులు నమోదు చేసా మని హెచ్చరించారు. అంతేకాకుండా ఎటువంటి అనుమతులు లేకుండా గ్రామీణ ప్రాంతాలలో రాత్రుల్లో తెల్లరాయి లోడుతున్న వారు దొరికితే క్రిమినల్ కేసులతో పాటు అధిక మొత్తంలో జరిమానా విధిస్తామని హెచ్చరిం చారు. అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు దాడుల్లో పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం తడుకు రైల్వే స్టేషన్ కేబిఆర్ కళ్యాణ మండపంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోనేటి రవిరాజు ఆధ్వర్యంలో తిరుమలకు వెళ్లే పాదయాత్ర భక్తులు 3వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు వెయ్యి మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి వారికి మందులు అందించారు. ఈ సందర్భం గా ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ పుత్తూరు అధ్యక్షులు కోనేటి రవిరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉచిత వైద్య శిబిరం నిర్వస్తామని ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం వైద్య శిబిరం నిర్వహించామన్నారు . ఈ కార్యక్రమానికి సహకరించిన రాజేంద్ర రాజు , శ్రీధర్ రాజు, రామచంద్ర రాజు, సుధాకర్ రాజు, దామోదర్ నాయుడు, జి రామచంద్ర రాజు, జయ శేఖర్ రాజు, హేమచంద్ర వర్మ దాతలతో పాటు మెడిగో మల్టీ స్పెషల్ హాస్పిటల్ , తిరుపతి డాక్టర్ వంశీ రెడ్డి, డాక్టర్ శృతి రాజు, వీఆర్‌వో సునీల్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే చిన్నారులకు మిద్దెల సత్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులను వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఆప్కో డైరెక్టరు మిద్దెల హరి బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. పట్టణంలోని హరహరభావి వీధికి చెందిన కరుణాకర్ గుప్తా కుమా ర్తెలు చాతుర్యశ్రీ, మాధుర్యాశ్రీలు చెన్నైలోని సాంతోం స్కూలు లో జరిగిన సారిన్ రియూ అండర్-10,11 విభాగం కరాటే పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి బంగారు, వెండి పతకాలు కైవసం చేసుకున్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE,CHITTOOR
O.E.P.No.85 of 2015
O.S.No.240 of 2014
Between:
K.N.Ramesh ...D.Hr
And:
V.Mahesh Reddy ...J.Dr
NOTICE TO JUDGEMENT DEBTOR
To
V.Mahesh Reddy,
son of Late V. Sadasiva Reddy,
aged about 49 years,Hindu,residing at Samireddipalli Village,
Penumur Mandal,Chittoor Dt.
Sir, Please take notice that the above E.P is posted to **16-11-2023** for your appearance before the said court. Please be present on the said date before the said court at 10-30 A.M either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing Date: 16-11-2023
Sd/-K.JANAKIRAMA REDDY
Advocate,Chittoor